# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 20 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## మెదక్‌లో రెండో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

### నామినేషన్లను స్వీకరించిన మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలు 2024 లో భాగంగా మెదక్ కలెక్టర్ కార్యాలయంలో మెదక్ ఎంపీ స్థానానికి రెండో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ ఎంపి స్థానానికి ప్రజా వెలుగు పార్టీ నుండి సారా యాదగిరి గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బొమ్మల విజయ్ కుమార్ తమ నామ పత్రాలను అందజేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా తుమ్మలపల్లి పృథ్వీరాజ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా గొల్లపల్లి సాయి గౌడ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు.

# మానుకోట గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మానుకోట ఎప్పటికి కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మానుకోట రాళ్ల కురిపిస్తే కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ ను కేసీఆర్ కుటుంబ స్వలాబాలకు అనేక కుంభకోణాలు చేసి రాష్ట్రాన్ని అమ్మకానికి తెచ్చే ప్రయత్నం చేసారని వారి కుటుంబ దోపిడీని పసిగట్టిన మానుకోట ప్రజలంతా ఏకమై కేసీఆర్ ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా చేశారని ఇప్పుడు కేంద్రంలో ఉన్న మోడీని అంతం చేయాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ ను బొందబెట్టినట్టే మోడీ ని కూడా బొందపెట్టాలని రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని సీఎం కోరారు. ఢిల్లీలో ఉన్న మోడీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కెడిలు ఇద్దరు ఒక్కటేనని ఆయన ఆరోపించారు. బయ్యారం లో ఉక్కు పరిశ్రమను బీజేపీ ప్రభుత్వం విస్మరించిందని, కాజీపేటలో పెట్టవలసిన రైల్వే కోచ్ పార్టీని మహారాష్ట్రకు తరలించిన బీజేపీ నాయకులు తెలంగాణ లో ఓట్లు ఎలా అడుగుతారని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రశ్నించిన మోడీ తెలంగాణ లో ఓట్లు ఏ మొహం పెట్టుకుని అడుగుతారని ప్రశ్నించారు. మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి మనం ఓటు ఎలా వేయాలో ఆలోచించుకోవాలి, బీఆర్ఎస్ బీజేపీ లు పార్లమెంట్ ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుతున్నారన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర యువతను రెచ్చగొట్టి ఆత్మహత్యలకు దారితిస్తే యువకుల బలిదానాలు చూడలేక చలించిన సోనియా తెలంగాణ ను ఇచ్చిందన్నారు. ప్రజలందరి సహకారంతో జూన్ నాలుగున ఎర్రకోటపై మూడు రంగుల జెండాను ఎగరవేస్తామని రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా తేల్చిచెప్పారు. 10 సంవత్సరాలలో ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీ, కెడి లు ఆరు గ్యారెంటిల గురించి అడుగుతున్నారని, ప్రజలను మోసం చేస్తూ గ్యారెంటీ పథకాలకు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఆయన అన్నారు. దిగిపో అనడానికి కాంగ్రెస్ అల్లాటప్పగా అధికారంలోకి రాలేదని కేసీఆర్ వంటి ప్రజాద్రోహులను గద్దె దించి ప్రజాబలంతో అధికారంలోకి వచ్చామని అన్నారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని మాటిచి మోసం చేసే కేసీఆర్ ప్రభుత్వం మాటకోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపితే ప్రజలు చూస్తూ ఊరుకోరని రేవంత్ అన్నారు. నిద్రలో కూడా గెలిచే కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ పైనే మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ ల మధ్య మెజారిటీలో పోటీ ఉండాలని పోరిక బలరాం నాయక్ ను 3లక్షల పై చిలుకు ఓట్లతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దినసరి సితక్క, విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాల్సోమన్న, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారది రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్ టి సెల్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు వెన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంకేర్ ఎన్‌కౌంటర్ మృతులకు కన్నీటి వీడ్కోలు

### పోలీసుల పహారిలో అంతిమయాత్ర

### అమరనాదాలతో మిన్నంటిన ప్రజా రోదనలు

### అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజా సంఘాల నేతలు





**ప్రజాపక్షం/చిట్యాల :** చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేర్ అడవుల్లో కేంద్ర బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కాంకేర్ జిల్లా మావోయిస్టు పార్టీ కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యుడు సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకరన్న ఆయన సతీమణి మావోయిస్టు నేత సుమన అలియాస్ రజిత గత నాలుగు రోజుల క్రితం ఎన్కౌంటర్లో మృత్యువాత పడగా నక్సలైట్ సుధాకరన్న స్వగ్రామమైన చల్లగరిగలో శుక్రవారం పీపుల్స్ వార్ అగ్ర నేతలైన సిరిపెల్లి దంపతుల అంతిమ యాత్రలో ఉద్యమ నేతల మృతదేహాలను చూసి గ్రామస్తులు గ్రామాల ప్రజలు ప్రజా సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమర నీనాదాలతో గ్రామం ఓరే త్తింది ప్రజా రోధనాలతో గ్రామం కన్నింటి పరవంతమైంది. నేలరాలిన ఉద్యమ తారలకు కడసారి కాటిదాకా కన్నీటి విడుకోలు పలికారు. సిరిపెల్లి సుధాకర్ చిన్ననాటి నుండి అప్పటి పీపుల్స్ వార్ కార్యక్రమాలకు ఆకర్షితుడై తాడిత పీడిత ప్రజల అణిచివేతను చూసి చెలించి పోయిన సుధాకర్ భూస్వామ్య పెత్తందార్ల పై నుగు నూగు మీసాల పసివయసులోనే బడి బాల్యంతో ఉద్యమ బాట పట్టిన సుధాకర్ అలియాస్ శంకర్ రావు దండకారణ్యము లో 26 ఏండ్లుగా ఎన్నో హోదాలలో పనిచేసి చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలోని చోటే భేటీ పోలీస్ స్టేషన్ పరిధిలోఅడవుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్లో మృతి చెందిన సిరిపెల్లి దంపతుల ఉద్యమ శిఖం ముగిసిందని, చిన్ననాడే అన్నలల్లో కలిసి అంతిమయాత్రలోనే శవముగా చూస్తున్నామని మృతుల తల్లులు బంధువులు గ్రామస్తులు గుండెలు అవి సిపోయేలా రోదనలు మిన్నంటాయి. బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొప్పడి అంజమ్మ, కార్యదర్శి పద్మ కుమారి లు మాట్లాడుతూ చత్తీస్గడ్ లోని కాంకేర్ జిల్లా అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ బూటకం ఎన్కౌంటర్ అని ఈ ఎన్కౌంటర్ లన్ని కావాలని బిజెపి ప్రభుత్వం చేయిస్తుందని ఇప్పటికైనా ఇలాంటి దొంగ బూటకపు ఎన్కౌంటర్లను మానుకోవాలని బిజెపి ప్రభుత్వంపై విద్వేష ప్రసంగం చేసింది బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో కూలిపోవాలని ప్రజలకు తెలిపింది. పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఎన్కౌంటర్ లన్ని బూటకపు ఎన్కౌంటర్ లేనని ఇది మొత్తం బిజెపి ప్రభుత్వం చేస్తున్న అత్యకాండ అని ఇలాంటి బూటకపు ఎన్కౌంటర్లు ఇంకా మునుముందు కొనసాగించద్దని 200 మంది నీ పొట్టన పెట్టుకుందని ఈ ఉసురు ఊరికే పోదని బిజెపి ప్రభుత్వం కూలే రోజులు ఉన్నాయని ఆడవాళ్ళ నీ చూడకుండా చిత్రహింసలకు గురిచేసి ఎన్కౌంటర్ల్ గా చిత్రీకరిస్తున్నారని ఈ పాపం ఊరికే పోదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అమరవీరుల అంతిమయాత్ర పోలీసుల పహరిలో కొనసాగింది. ఈ అంతిమయాత్రలో పౌర హక్కుల సంఘం నాయకులు బంధుమిత్రుల సంఘం నాయకులు మానవ హక్కుల సంఘం వేదిక నాయకులు గ్రామా గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మొదటి రోజు ఒకటి, రెండవ రోజు మూడు నామినేషన్లు

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :** మొదటి రోజు ఒకటి, రెండవ రోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో బాగంగా జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు రిటర్నంగ్ అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి క్రాంతి తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు జాతీయ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తరపున సాగర (1) సెట్ నామినేషన్ దాఖలు చేశారు. రెండవ రోజైన శుక్రవారం మూడు నామినేషన్లు సమరించినట్లు తెలిపారు. స్వాతంత్ర అభ్యర్థులు బి. మారుతీరావు, కె. ఆనందీశ్వర్ ,ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు మహాదేవ్ స్వామి (2) సెట్లు నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు తెలిపారు. మొదటి రెండవ రోజున కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు ఆమె తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ఆస్తులు, నేర చరిత్ర వివరాలను ఎప్పటి కప్పుడు సంగారెడ్డి, రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచడం తో పాటు ఎన్నికల కమీషన్ అధికారిక వెబ్ సైట్‌లో ఆప్ లోడ్ చేయడం జరుగుతున్నది పూర్తి వివరాలను తెలుసుకోగోరు వారు affidavit.eci.gov.in ప్రత్యేక వెబ్ సైట్‌లో చూడవచ్చునని ఆమె తెలిపారు.



# ఘనంగా మహేష్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : రేవూరి యువ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మార్గం మహేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం హన్మకొండలోని భవానినగర్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రేవూరి యువసేన నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌కు ఎర్రబెల్లి పరామర్శ



ప్రజాపక్షం/పర్వతగిరి : మండల సీనియర్ జర్నలిస్టు దొడ్డ శ్రీనివాస్ తండ్రి దొడ్డ సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమయ్య దశదినకర్మ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దారం పూర్ణచందర్, సోమనాథం పాల్గొన్నారు.

# అర్చకులు ఓం ప్రకాష్ ఆత్మహత్య



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : కాశిబుగ్గ ఎస్ ఆర్ నగర్ లో నివాసం ఉంటున్న అర్చకులు మార్త ఓం ప్రకాష్ (38) శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాశిబుగ్గ శివాలయంలో అర్చకుడిగా సేవలందించి గత మూడు సంవత్సరాల నుండి మొగిలిచర్ల గ్రామం శివాలయంలో అర్చకుడిగా సేవలందిస్తున్నాడు ఆర్థిక ఇబ్బంది వల్ల ఉరి వేసుకుని మరణించినాడు. అని కుటుంబ సభ్యులు తెలిపారు.ఇతని భార్య వాణి (32) ఇద్దరు ఆడపిల్లలు తరుణి, వరణి తెల్లవారుజామున పై అంతస్తులో ఉరేసుకుని ఉన్నాడని పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు పోలీసులు ఎంజిఎంకు తరలించారు. అప్పటికే డాక్టర్లు చనిపోయారని నిర్ధారించారు. ఈ విషయం తెలియగానే ఎస్సార్ నగర్, కాశిబుగ్గ, ప్రాంతాల్లో విషాదంగా మారింది అయ్యగారు అందరితో మంచిగా ఉండే వ్యక్తి ఇలా చేసుకోవడం చాలా బాధాకరమని భక్తులు, ప్రజలు కంటతడి పెట్టారు.

# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ 169, 173 లో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసల పరంపర కొనసాగుతుంది. శుక్రవారం నియోజకవర్గంలోని పలువురు నాయకులు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనగామ పట్టణానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత, ఆమె భర్త మంత్రి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకులు ఆరుట్ల లోకమంత్‌రెడ్డి, గుజ్జుల తుకురాం, నాయకులు తొట్టె నర్సింగ్ యాదవ్‌లు శుక్రవారం కొమ్మూరి ప్రతాప్‌రేవ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పాలన 10 ఏండ్ల కాలంలో ప్రజలకు దూరంగా ఉన్న వారంతా రేవంత్‌రెడ్డి సమక్షంలో కొనసాగుతున్న ప్రజాపాలన చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. జనగామలో బిఆర్ఎస్ ఖాళీ అయ్యిందని మరికొందరు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరేవారికి ఎప్పటికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ధర్మ గోవర్ధన్‌రెడ్డి, కాయిగూపురం మహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, నూకల బాల్‌రెడ్డి, శివరాత్రి కుమార్, రవీందర్, గాజె అనిల్, శివరాత్రి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్ నామినేషన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి : కొమ్మూరి

ఈ నెల 21న జరిగే భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయనొక ప్రకటన చేస్తూ 21న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమారెడ్డితో పాటు ఎంఎల్ఏలు, జిల్లా అధ్యక్షులు హాజరవుతారన్నారు. జనగామ నియోజకవర్గంలో నుండి భారీగా తరలి రావల్సిన అవసరం ఉందన్నారు. యువన, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యుఐ, బూత్ కమిటీ నాయకులు తరలిరావాలన్నారు.

# వరంగల్ ఎంపీగా ఆరూరి రమేష్‌ను గెలిపించాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ : మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి అర్బన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల జంగేడు,వర్కీరుగడ్డ ,ఆకు దారి వాడలో ఆరూరి రమేష్ ని గెలిపించాలని బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో బిజెపి భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పేద మధ్యతరగతి వాళ్లకు ఉచితంగా ఉజ్వల జ్యోతి ద్వారా



గ్యాస్ కనెక్షన్, పేద మధ్యతరగతి వాళ్లకి జీరో అకౌంట్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోదీ కి చెందుతుందన్నారు. భారతీయ జనతా పార్టీనీ ముచ్చటగా మూడోసారి 400 సీట్లతో గెలిపించి నరేంద్ర మోదీ ప్రభుత్వం గెలిచే విధంగా మన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు భాస్కర్, సారయ్య, సుదర్శన్, వెంకటరామిరెడ్డి, దిలీప్, నితిన్, గౌతమ్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు



ప్రజాపక్షం/హసన్‌పర్తి : గత ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధికి పాటుపడిన ప్రతీ అధికారి, ప్రజాప్రతినిధులకు ఎంపీపీ సునీత కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హసన్‌పర్తి ఎంపిడీఓ కార్యాలయ సమావేశ హాలులో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కేతపాక సునీత హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాటు హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించుటలో సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. గ్రామాల్లో ఉన్న మౌళిక వసతులపై ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంతకు ముందు ఆయా విభాగాలకు చెందిన అధికారులు గ్రామాల్లో చేస్తున్న పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణిగుంట్ల సునీత, తహసీల్దారు చల్ల ప్రసాద్, సూపరింటెండెంట్ సునీల్‌కుమార్, ఏపీఓ విజయలక్ష్మి , ఏపిఎం ఆకుల ప్రభాకర్, ఏఓ అనురాధ, ఏఈలు శ్రీనివాస్, అంజా, పశువుల వైద్యుడు క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శులు హరిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/దామెర : వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ గెలుపు కోసం దామెర మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జ్‌ల సమావేశం మండలాధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పగడాల కాళీప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాగా సీతారాంపురం గ్రామం నుంచి కావటి శ్రీకాంత్, మైలా భాస్కర్, పులుకుర్తి నుంచి పిండి మహేష్ కాళీప్రసాద్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, దామెర మండల కోఆర్డినేటర్ గుజ్జ సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి వేల్పుల సుధాకర్, ఓబీసీ మండలాధ్యక్షుడు పెంచాల జగన్, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూరచందర్, మండల ఉపాధ్యక్షుడు సిలువేరు చంద్రకిరణ్, మందాటి శ్రీకాంత్, మండల కార్యదర్శి బిల్లా రమణారెడ్డి, మండల కార్యవర్గసభ్యులు ఎక్కలదేవి రమేశ్, పిట్టల రమేశ్, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులు, బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నీటి సమస్య తీర్చండి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వేషాలపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటిని అందజేయాలని కోరుతూ వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి కాలనీవాసులు, లబ్ధిదారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తీవ్ర నీటి కొరత ఉందని మిషన్ భగీరథ పైప్ లైన్ వేశారని, సుమారు సంవత్సరం కాలం గడిచిన మున్సిపల్ అధికారులు నీటిని అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను కలిసి మా సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా మా సమస్యను వెంటనే గుర్తించి నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కీర్తి శ్రీనివాస్, జి.రామకృష్ణ, శ్రావణ్, స్వాతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

ప్రజాపక్షం/రాయపర్తి : మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు సత్తూరి నాగరాజు బిఆర్ఎస్ పార్టీని విడి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో శుక్రవారం తొర్రూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ నరసింహ చార్యులు, రెంటాల గోవర్ధన్ రెడ్డి,నర్సయ్య, శేఖర్, మద్దెల. వెంకటేష్, ఉప సర్పంచ్ గంగ లక్ష్మి, బద్దం పులిందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ, వడ్డెపెల్లి. సోమేశ్వర్, మాజీ సర్పంచ్ లాక్య నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు జితేందర్, ఎల్లారెడ్డి, మండల ముఖ్యనాయకులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ధ్వజస్తంభ పునః ప్రతిస్థాపన పోస్టర్‌ను ఆవిష్కరణ

ప్రజాపక్షం/జఫర్గడ్ : మండల కేంద్రంలో ఉన్నా శివాలయం ధ్వాజ స్థంభ పునః ప్రాతిస్థాపన వాల్ పోస్టర్లు ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జఫర్గడ్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ 22/23/24 మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో అతి పవిత్రంగా నిర్వహించే ఈ పండుగకు వివిధ గ్రామాల నుండి ఆ పరమ శివుని భక్తులు అందరు హాజరై శివాలయ ధ్వజ స్థంభ పునః ప్రతిష్టపన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యగలరని భక్తులను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బిక్షపతి, కమిటీ ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య, కమిటీ సభ్యులు సోమేశ్వర్, పట్లపురి విజయ్ గౌడ్, తాటికాయల రాజేందర్, కన్న సోమశేఖర్ జ్యోతి, యాకయ్య, సింగారపు రమేష్, నల్లబోయిన రాజు, రాకూర్, రంజిత్ సింగ్, మొగిలిపాక నర్సింగం బైరి రవి, ధారిశెట్టి సోమన్న, మొట్టక ఎల్లయ్య, గ్రామస్థులు తదితరులు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జనగామ పట్టణంలోని నారాయణ స్కూల్‌లో కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ ఎస్ఐ సృజన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ముందు చూపుతో మంచి పాఠశాలను ఎంచుకొని విద్యార్థులను చేర్పించాలన్నారు. నేడు విద్య ఎంతో ముఖ్యమని, నాణ్యమైన, పోటీ పరీక్షల్లో నెగ్గే విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్పటి నుండే విద్యార్థులకు అన్నింటిపై అవగాహన కల్పించాలన్నారు. నారాయణ విద్యాసంస్థలకు మంచి పేరుందని, జనగామ లాంటి ప్రాంతంలో కూడా బ్రాంచీలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను గ్రామీణ స్థాయికి విస్తరిస్తున్నారన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నారాయణ జోన్ డిజిఎం రిజ్వానా, ఆర్ఐ వేణుమాధవ్, పాఠశాల ప్రిన్సిపాల్ రిగ్నస్ బిశ్వాకర్మ, కోఆర్డినేటర్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలేఖ, ఉపాధ్యాయులు అనిత, మమత, ఏఓ చారి పాల్గొన్నారు.

# బిజెపికి ఓటమి భయం పట్టుకుంది



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** బిజెపికి ఓటమి భయం పట్టుకుందని దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్న మోడీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంఎల్‌ఏ కోనేరు కోణప్ప రావి శ్రీనివాస్‌పై పాల్వాయి హరీష్ బాబు చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటు సేవ చేసే గొప్ప మనస్సు ఉన్న నాయకురాలు మంత్రి సీతక్క అని అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తేవడంతో పాటు దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. బిజెపి పార్టీ నుండి ఎంఎల్‌ఏగా గెలిచిన హరీష్ బాబు గెలిచిన నాలుగు రోజులకే కాంగ్రెస్‌లో చేరుతానని మంత్రి సీతక్క దగ్గరకు వచ్చి వేడుకున్న విషయం మర్చిపోయావా అని అన్నారు. వెంటనే మంత్రి సీతక్కపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. నిరాదారమైన ఆరోపణలు చేస్తున్న ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్ మంత్రి సీతక్కకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తేవడంతో పాటు దేశ సంపదను కార్పొరేటర్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, పేదలపై భారాలు పెట్టుబడిదారులకు వరాలుగా అన్నట్లు గా మోడీ పాలన ఉందని రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుటున్నారని తప్పకుండా రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ట్రస్ట్ సహాయం

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం రామచంద్రునిపేట గ్రామంలోని నిరుపేద కుటుంబనికి చెందిన బాడిశ సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలు దశ దిన కర్మలు చేయడానికి కుటుంబ సభ్యులు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. మండలంలో ఎవ్వరికైనా ఆపద వచ్చింది అంటే మేము ఉన్నాం అంటూ ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేసే శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ నాగరమేష్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యుల ద్వారా శుక్రవారం మృతురాలి పేద కుటుంబానికి 3000 ఆర్థిక సహాయం చేశారు. ట్రస్ట్ సభ్యులు చౌలం వేణు కొమరం, రాంబాబు చౌలం, సాయిబాబు సున్నం, రాంబాబు సున్నం వెంకటమ్మ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబాదు జిల్లా తొర్రూరు మున్సిపల్ పట్టణానికి చెందిన మునుకుంట్ల రమేష్, బసనబోయిన పోటయ్యలు శుక్రవారం అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబాలను తొర్రూరు మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్‌ఏ యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మృతుల పార్ధీవ దేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## అగ్నిమాపక నివారణపై మాక్ డ్రిల్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఇంచర్ల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి ఎండి రహీం మాట్లాడుతూ ఏమైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా అరికట్టాలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాలలోని విద్యార్థులకు మాక్ డ్రిల్ ప్రోగ్రాం చేసి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో మంటలు ఏర్పరిచి వాటిని చల్లబరిచే విధానాన్ని సిబ్బంది అగ్నిమాపక విన్యాసాలు చేసి చూపించారు.

## బహుజన రాజ్యం కోసం గౌస్ బాటలో పయనించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** బహుజన రాజ్యాం కోసం గౌస్ బాటలో పయనించాలని ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటి సభ్యుమలు కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యూ) అగ్రనేత, వామపక్ష ఐక్యత స్థాపకుడు ఎండి గౌస్ 3వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. గౌస్ చిత్రపటానికి కొత్తకొండ రాజమౌళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదేశంలో లాల్ నీల్ ఐక్యత కోసం గౌస్ దేశంలోని వామపక్ష కమ్యూనిస్టు శక్తులను ఐక్యం చేయడం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. కమ్యూనిస్టులు చీలిపోవడం మూలంగా కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టం జరిగిందని, దాని ఫలితంగా దేశంలో సామ్రాజ్యవాద, దోపిడి శక్తులు బలపడి, కేవలం అధికారమే పరమావధిగా ప్రజలను మోసం చేస్తూ, దేశ సంపదను లూటి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ కుంభకోణాల్లో మునిగిపోయిందన్నారు. ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మతం పేరుతో, దేవుళ్ల పేర్లో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ, ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంసిపి(ఐ)యూ నాయకులు కేశెట్టి సదానందం, శ్రీనివాస్, కర్నె సాంబయ్య, సూరయ్య, పెద్ద సాంబయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మహాముత్తారం :** ఎండాకాలంలో ఎండలు ఎక్కువగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రత వల్ల ప్రతి గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ తెలిపారు. శుక్రవారం వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా కొన్ని సూచనలు ఒక ప్రకటనలో డాక్టర్ సందీప్ తెలిపారు. ఎండాకాలంలో నమోదవుతున్న ఉష్ణోగ్రత వల్ల ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఎండకు బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా గొడుగు గాని టోపీ లేదా తలకు రుమాలు వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవాలని, అదేవిధంగా కాటన్ దుస్తులు ధరిస్తే చాలా మంచిదని గర్భిణీలు, బాలింతలు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. 1) బాడీ ఉష్ణోగ్రత పెరగడం. 2)దాహం, తలనొప్పి, వాంతులు, వేగంగా గుండె కొట్టుకోవడం, కళ్ళు తిరగడం, మూర్చ పోవడంపోవడం, తీవ్రమైన నీరసం జరుగుతుంది.3) నాడి వేగం విపరీతంగా తగ్గడం. 4) విపరీతమైన చెమటలు పట్టడం. 5) శ్వాస అధికంగా తీసుకోవడం.గ్రామాలలో ప్రజలు ఎండ రాకముందే పనులు ముగించుకొని ఇండల్లోకి రావడం గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల మరియు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచుతారని పైన ఐదు లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకురావాలని డాక్టర్ సందీప్ సూచించారు.

## వైభవంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/మల్హర్ :** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల లో శ్రీ ఆంజనేయ శివ పంచాయతన ఆలయంలో గణపతి, పార్వతి, శివుడు, సూర్యభగవనుడు, విష్ణుమూర్తిల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. శుక్ర, శని, ఆదివారం మూడు రోజుల పాటు ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. 19న శుక్రవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షా స్వీకారం, ఋత్విక్వర్ణనం, నవగ్రహ, యోగిని, వాస్తు క్షేత్రపాలక బ్రహ్మది మండల పూజలు, అగ్నిప్రతిష్ట దేవతా హోమాలు విగ్రహాజలాధి వాసాలు నిర్వహించారు. ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన హోమం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, విగ్రహ పాలాభిషేకము, స్థాపిత దేవతా పూజలు, హోమాలు, విగ్రహ ధ్యానఫల, పుష్ప శయ్యాధివాసాలు నిర్వహించనున్నారు. ఆదివారం బ్రహ్మముహూర్తంలో లక్ష్మీనారాయణ హోమం గర్తన్యాసం, యంత్రప్రతిష్ట, విగ్రహప్రతిష్ట, దృక్బలి, దిక్బలి. పూర్ణహూతి అనంతరము భక్తులకు దర్శనం కల్పించనున్నారు. తాడిచెర్ల ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం సాయంత్రం విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. మూడు రోజుల పాటు సాగే ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



## వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 12 పోస్టులకు దరఖాస్తులకు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెక్షన్ హాల్ అటెండర్లు 4 పోస్టులకు పదో తరగతి పాసై ఉండాలి, అనాటమి డిసెషన్ లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉండాలి, ల్యాబ్ అటెండర్లు 4 పోస్టులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బిఎస్‌సిఎంఎల్‌టి లేదా డిఎంఎల్‌ఐటి లో డిగ్రీ లేదా డిప్లోమా కలిగి ఉండాలి, తప్పనిసరిగా తెలంగాణ పారామెడికల్ బోర్డుతో గుర్తింపు పొందాలి, థియేటర్ అనస్థిషియా అసిస్టెంట్ 04 పోస్టులకు బిఎస్‌సి ఎంఎల్‌టి ఉత్తీర్ణులై ఉండాలి, తెలంగాణ మెడికల్ బోర్డుతో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హులైన వారు ఈనెల 24తేది సాయంత్రం లోగా ఒక సెట్ జిరాక్స్ సర్టిఫికెట్లతో నర్సంపేట వైద్య కళాశాలలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 08718230226 కు సంప్రదించాలని సూచించారు.

## వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి



వైద్యాధికారి రామారావు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రామారావు అన్నారు.శుక్రవారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆదేశాల ప్రకారం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ల పరిధిలోని మహాదేవపూర్,పలిమెల మండలాలలోని అంబట్‌పల్లి,పెద్దంపేట గ్రామాలలో సూరారం సబ్‌సెంటర్ వైద్యాధికారి విజయ్ కుమార్‌తో కలిసి ఉపాధి హామీ కూలీలతో పాటు,గ్రామంలోని అంగడి లో కూరగాయల వ్యాపారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా సరిపడా నీరు త్రాగాలని,సూర్యరశ్మి తగలకుండా గొడుగు,టోపీ,టావెల్,కళ్ల అద్దాలు లాంటి వస్తువులను వినియోగించాలని అన్నారు.మద్యాహ్నం 12 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లో ఉండాలని సూచించారు.శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి నీరసంగా ఉంటే వెటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మాశూక్ అలి,ఎఎన్ఎం సుజాత,ఆశాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీటలు బారుతున్న రాఘవపట్నం రోడ్డు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల పరిధిలోని రాఘవపట్నం హైలెవెల్ బ్రిడ్జికి ఇరువైపులా చేపట్టిన మట్టి రోడ్డు బీటలు బారి మున్నాళ్ల ముచ్చటగానే మారింది. 2023 ఆగష్టు నెలలో భారీ వర్షాలకు రాఘవపట్నం గ్రామ సమీపంలోని దయ్యాల వాగు హైలెవెల్ బ్రిడ్జికి ఇరువైపులా చేపట్టిన మట్టి కోతకు గురికావడం జరిగింది. సుమారు నాలుగు నెలల పాటు మేడారం నుండి రాఘవపట్నం మీదుగా వెళ్లే అనేక వాహనాలు మట్టి రోడ్డు తగ్గిపోవడం వలన పస్రా మీదుగా వెళ్లేవారు. ఎట్టకేలకు 2024 ఫిబ్రవరి నెలలో మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ రోడ్డు నిర్మాణం పనుల కోసం రూ.40లక్షలు వెచ్చించడం జరిగింది. అట్టి రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం టెండర్ వేయడం జరిగింది. సంబంధితశాఖ అధికారులు రోడ్డుకు పోసిన మట్టి ప్రమాణాలు లేకపోవడంతో రోడ్డు బీటలు వారిపోతుందని పలువురి విమర్శలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు రోడ్డును పరిశీలించి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండేటట్లు చూడాలని కోరుతున్నారు.

## కార్టేవా అగ్రిసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో పంటల సాగులో వచ్చే రోగాల నివారణపై కార్టేవ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిది పూజిత మోగి పురుగు, దాని జీవిత చరిత్ర గురించి క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా వరిలో వచ్చేటువంటి తెల్లకంకి దాని నివారణ గురించి వివరించడం జరిగింది. అలాగే కార్టేవ కంపెనీ ప్రతినిధి అయినటువంటి వేణుమాధవ్ దోమ జీవిత చరిత్ర గురించి వివరించి వరిలో సుడిదోమను ఏ విధంగా నివారించాలో క్షుణ్ణంగా రైతులకు వివరించారు. నూతన ప్రొడక్ట్స్ మేనేజర్ అయినటువంటి పాండవుల గణేష్ డేలాడాక్సిన్, మావిలోన్ నూతన ఉత్పత్తులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఆవుల రత్నాకర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన



### జిల్లా జాయింట్ కలెక్టర్

**ప్రజాపక్షం/నిజాంపేట :** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. రైతులు ఆరబోసిన వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరుగుతుందన్నారు. 202324 సంవత్సరం గాను సంబంధించి జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎండాకాలంలో అకాల వర్షాలకు రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పల్లిలను అందుబాటులో ఉండేలా చూడాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, సీఈవో శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న బెల్ట్ షాపులు పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/రేగోడు :** ప్రభుత్వం బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలిస్తుంటే రేగోడు మండలంలో అక్రమ మద్యం జోరుగా సాగుతుంది. వైన్స్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బీర్లు, లిక్కర్ బాటిల్ లతో ఇవ్వాల్సి ఉండగా కాటన్ లతో వైన్స్ నుంచి తీసుకెళ్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం జోరుగా నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. రోజు వైన్స్ నుండి మద్యం సరఫరా అవుతున్న పట్టించుకోరని అంటున్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్న ఉన్నత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బెల్ట్ షాపులను తొలగించాలని కోరారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/సదాశివపేట :** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలని, మండల విద్యాధికారి డి. అంజయ్య అన్నారు. శుక్రవారం సదాశివపేట మండలంలోని పీఎస్ఎంఎల్ కాలనీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండల విద్యాధికారి డి. అంజయ్య పరిశీలించారు. 45 పాఠశాలలో 57 పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని, 57 పనులకు కోటి 55 లక్షలు పనులు చేసుకోవడానికి వీలు ఉందన్నారు. .పాఠశాలలు తిరిగి జూన్ 12న ప్రారంభమవుతాయని, అంతలోపు 57 పనులు పూర్తి చేసి పాఠశాలలో పెయింట్ పూర్తి చేయాలని ప్రదానోపాధ్యాయులు ఏఏపిసి చైర్మన్లు సంబందిత ఏఈతో కో ఆర్డినేట్ చేసుకొని పనులు పూర్తి చేసుకోవాలని డీఈఓ కలెక్టర్ వారినికి ఒక సారి అమ్మ ఆదర్శ పాఠశాలను సమీక్ష చేస్తున్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు సంబంధించి ఇంచార్జ్ మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ యాసంగి పంటలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ,హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధించి పలు అంశాలు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో సర్వసభ్య సమావేశానికి సమయపాలన పాటించడం జరిగిందని. సభను త్వరగా ముగించామన్నారు. అనంతరం ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్లు సర్వసభ్య సమావేశాన్ని త్వరగా ముగించడం దానిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాన్ని త్వరగా ముగించడం దానిపై నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. సర్వసభ్య సమావేశం మరో రోజు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఇట్టి విషయంపై ఎంపీడీవో ను వివరణ కోరగా సర్వసభ్య సమావేశం ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో సమయపాలన పాటించడం జరిగిందన్నారు. ఎవరిని అగౌరవ పరచాలనే ఉద్దేశం ఎవరికి లేదన్నారు. సమయానికి అనుకూలంగా సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ధర్మారం ఆసుపత్రి వైద్యాధికారిని హరిప్రియ, ఐసిడిసి లక్ష్మి, విద్యుత్ ఏఈ గణేష్, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, ఎంపీటీసీలు బాల్ రెడ్డి, లహరి రెడ్డి, లలిత, లద్ద సురేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 24న శ్రీగురుపీఠంలో శ్రీదత్తాత్రేయస్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం.

**ప్రజాపక్షం/శివంపేట :** శివ్వంపేట మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠంలోని బాలలయంలో ఈనెల 24న బుధవారం ఉదయం శ్రీదత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయినాథుని విగ్రహప్రతిష్ట మహోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు గురువారం తెలిపారు. గూడూరు గ్రామం నుండి ఉదయం 5:గంటల నుండి నగర సంకీర్తనలతో ప్రారంభించి, 6 గంటలకు బాలలయంలోకి విగ్రహాలను చేర్చడం జరుగుతుందని, శ్రీగురుపీఠం సర్వధికార ట్రస్ట్ సభ్యులు, బ్రహ్మర్శి శాస్త్రల వెంకటేశ్వర శర్మ నిర్ణయించిన ముహూర్తం మేరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పరమ పవిత్రమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలకు దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి,దత్తస్వరూపులు శ్రీఅవధూత గిరి మహారాజ్ ను ఆహ్వానించడం జరిగినది. శ్రీగురుపీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు ఆధ్వర్యంలో నాగారం శ్రీసాయిదర్బార్ భక్త బృందం వేదపండితులు పాల్గొనడం జరిగితుందని తెలిపారు. విగ్రహప్రతిష్ట అనంతరం అభిషేక అష్టోత్తర శ్రీగురుపాదుకస్తత్తం, ప్రత్యేక పూజకార్యక్రమాలు, శ్రీదత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయిబాబా మూలమంత్రాలతో, త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్రహోమములతో పాటు మహామంత్ర హావనము నిర్వహించడం జరుగుతుందని శివకుమార్ గౌడ్ తెలిపారు. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ కరకములచే గతంలో నిర్వహించిన శ్రీగురుపీఠం శిలాన్యాస వార్తలు, చిత్రమాలికలతో కూడిన " శ్రీగురుపీఠం వైభవము " పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విగ్రహప్రతిష్ట వేడుకలకు జిల్లాలోని శ్రీదత్తమహాస్వామి, షిరిడి సాయినాథుని భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను దిగ్విజయం చేయాలనీ ఆయన కోరారు.



## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరిగా జరుగుతుందని ములుగు డిసిసిబి చైర్మన్ విజయమ్మ అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ పిడిగా పని చేసిన సంఘ చేరాలు ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన ఏర్పాటుచేయగా డిసిసిబి చైర్మన్ హాజరై మాట్లాడారు. గత 38 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని సంతోషంగా పూర్తి చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది అదృష్టంగా భావించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరును సాధించి ఎందరో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేసిన చీరాల సేవలు అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన వృత్తిని కొనసాగించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం కూడా సంఘ చేరాలుకే సాధ్యమయ్యిందని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలతో పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, మాజీ ఎంఈఓ ఐలయ్య, పిఈటిలు బలరాంరెడ్డి, సారయ్య, మల్లయ్య, శరత్, శ్రీధర్, లక్ష్మీ నారాయణ, వేణు, ఉపాధ్యాయులు బాబురావు, సాలేంద్రం, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్‌డిఒ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలోని మునిగడప, రాయావరం, వెంకటాపూర్(బిజి) గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్‌డిఒ బాలకృష్ణ పరిశీలించారు. శుక్రవారం ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి కూలీలకు ఉపాధి హామీ అధికారులు అందిస్తున్న వసతులపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం ఒకసారి కూలి డబ్బులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మెజర్‌మెంటు ప్రకారం పనులు చేసే విధంగా స్థానిక ఫీల్డ్ అసిస్టెంటులు చొరవ చూపాలన్నారు. మార్చి 31 వరకు చేసిన పనులకు పూర్తి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఎఫ్రిల్ నుండి ఉపాధి హామీ కులీలకు సగటున రూ. 300 వందలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 7 గంటల నుండి పనులు ప్రారంభించాలని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు మంచి నీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే గ్రామాలలోని నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వర్షకాలం వచ్చే వరకు చెట్లను నాటేందుకు అనువుగా నర్సరీలలో చెట్లను సిద్ధం చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరి, ఎంపిఒ శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## నవవధువుకు పుస్తే మట్టెలు బహుకరణ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** పాములపర్తి గ్రామానికి చెందిన దుబ్బాసి యాదవ్వ, మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి ఎంపీపీ పాండు గౌడ్ శుక్రవారం పుస్తే మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులు ఎంపీపీ పాండు గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల పరిధిలోని గ్రామాల నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపీపీ పాండు గౌడ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్రోల్ల నర్సింలు, దుబ్బాసి బాలయ్య, మల్లయ్య, బాలకృష్ణ, బిక్షపతి, స్వామి, నర్సింలు, నర్సయ్య, బాబు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### ఇద్దరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాటోత్ సరోజన, జాటోత్ జ్యోతి గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని తెలుసుకొని వారి వారి గుడుంబా స్థావరాలపై దాడి చేసి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా అమ్మడం, తయారు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేగోడులో బాధితుడికి టార్ఫాలిన్ కవర్ పంపిణీ



**ప్రజాపక్షం/రేగోడ :** ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలి. రేగోడ పిఏసిఎస్ డైరెక్టర్ కులకర్ణి నాగేందర్ రావు అన్నారు. ఈదురుగాళ్లకు రేగోడుకు చెందిన గుడిసెల శ్రీకాంత్ నివాస గుడిసె కూలిపోవడంతో నివాస గుడిసె పై కప్పు కోసం శుక్రవారం తార్ఫలిన్ తాడిపత్రి కవర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడమే తమ లక్ష్యమని అన్నారు.

# ఉపాధిపని ప్రదేశాలలోకనీస సౌకర్యాలు కల్పించాలి



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు జరుపుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఫలితంగా ఉపాధి కూలీలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. మండు టెండలలో కూలీలు పని చేస్తూ వడ దెబ్బలకు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకునే నాథుడే లేద న్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచు పల్లి మండలంలో బూరుగు వెంకటమ్మ అనే గిరిజన మహిళ కూలీ పని చేస్తున్న క్రమంలో వడదె బ్బకు గురై మరణించడం అత్యంత బాధాక రమన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యా ప్తంగా ఎంతో మంది కూలీలు ఎండలకు తట్టుకోలేక వడదెబ్బలకు గురైమరియుపను లకు వెళ్తూ ప్రయాణాల్లో జరుగుతున్న ప్రమాదాలవల్ల ప్రాణాలు కోల్పోతున్న పాలకులు స్పందించడం లేదంటే కూలీల ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో నీడ కోసం టెంట్లు ,మంచినీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు మొదలైన ప్రాథ మిక సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన అనేక ప్రమాదాలుజరుగుతున్నాయన్నారు. ఉపాధి పని చోట్ల కనీస సదుపాయాలు కల్పించాలని, మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియోచెల్లిం చాలని కల్పించాలన్నారు. సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు కూలీ రూ.600 ఇచ్చే విధంగా రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణా ళికలలో చేర్చాలని లేనిచో కూలీల ఆగ్రహాన్ని ఎదుర్కో వాల్సియుంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## నామినేషన్ల స్వీకరణను పకడ్బందీగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ వరంగల్ : వరంగల్ ఎస్సి పార్ల మెంట్ నియోజకవర్గ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బం దిగా నిర్వహించాలని వరంగల్ జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. శుక్ర వారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కావడంతో ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి ప్రావిణ్య పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ



ప్రజాపక్షం/గణపురం : గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామానికి చెందిన కాలియా అశోక్ బక్కమ్మ దంపతుల కూతురు లక్ష్మిరాజు ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించిన భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మార్క విజయ్ కుమార్, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల కో ఆప్షన్ ఎండి చోటేమియా, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు రేపాక రాజేందర్, వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, ఎంపీటీసీ కాలియా సాగర్, సోషల్ మీడియా ఇంచార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, నాయకులు దూదయ్య, దూడపాక దుర్గయ్య, పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో రెండవ రోజు నాలుగు నామినేషన్లు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వరంగల్ ఎంపీ స్థానానికి శుక్రవారం రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలి పారు.ముగ్గురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేష న్లను దాఖలు చేసినట్లు, ఇప్పటి వరకు మొత్తం 7 నామినేషన్లు వేసినట్లు తెలిపారు. శుక్రవారం మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ అభ్యర్థిగా ఏఆర్ నేనా ప్రేమ్ రెడ్డి ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మరో సెట్ మొత్తం రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు, బీఎస్పీ అభ్యర్థిగా పంజా కల్పన, స్వతంత్ర అభ్యర్థిగా కృష్ణ సాగర్ చెరో సెట్ నామి నేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## మాజీ ఎంఎల్ఏ మదన్‌రెడ్డి తోనే మండల అభివృద్ధి



ప్రజాపక్షం/కౌడిపల్లి : ఊసరవెల్లి లెక్క రంగులు మార్చే దోలు ఎవరో తాలూకా ప్రజలకు తెలుసునని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ వద్ద కిష్టయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విలేకరులతో పద్మ కిష్టయ్య మాట్లాడుతూ నర్సాపూర్ తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అభివృద్ధికి మారుపేరని తాలూకాలో 30 సంవత్సరాలు జరగని అభివృద్ధి ఈ పది సంవత్సరాల్లో చేసి చూపించాలని నర్సాపూర్ లో బస్ డిపో గత 30 సంవత్సరాలు నుంచి పెండింగ్లో ఉందని దానికి రాష్ట్ర ప్రభుత్వం తోని కొట్లాడి నిధులు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలోని నర్సాపూర్ బస్ డిపో మంజూరు చేసి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని గండి మైసమ్మ నుంచి మెదక్ వరకు హైవే రోడ్డు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసి నర్సాపూర్ ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని ఈరోజు స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో అన్ని విధాల పదవులు అనుభవించి పార్టీలు మారినా నాయకులకు అర్థం కావాలని ఇప్పటికే మెజార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు పిఎసిఎస్ డైరెక్టర్లు చైర్మన్లు ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ రాజీ నామా చేసి మదన్ రెడ్డి, వెంబడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మరికొంతమంది లైన్లో ఉన్నరని టిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే పడవని ఎంపీ ఎలక్షన్ అనంతరం ఆ పార్టీకి కనుమరుగైతుందని కెసిఆర్ కుటుంబం మొత్తం జైల్లోకి పోవడం ఖాయమని రాష్ట్ర ప్రజలు కుటుంబ పాలన పారదోలి రేవంత్ రెడ్డి ప్రభు త్వాన్ని తీసుకురావడం జరిగిందని రాహుల్ గాంధీని ప్రధాని చేయడం లక్ష్యంగా మండలంలో ప్రతి ఒక్కకా ర్యకర్త కృషి చేయాలని ఆయన తెలిపారు.

## మంత్రిని కలిసిన పులిమామిడి రాజు



ప్రజాపక్షం / సదాశివపేట : మాజీ ఉప ముఖ్యమంత్రి ,మంత్రివర్యులు దామోదర రాజనరసింహా ను మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు గత వారంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని తన నివాసంలోని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ పులి మామిడి రాజును కలిసి వారు శాలువాతో సన్మానిం చారు. మంత్రి పులిమామిడి రాజుకు కాంగ్రెస్ పార్టీ చేరి నందుకు అభినందనలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును బారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు సూచించారు. దీని కోసం కార్యకర్తలను బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరు తెలియపరచి వారిని మోటివేషన్ చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మునిపల్లి రమేష్, కృష్ణ పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్,చిన్న తాల్వెల్ల,రాము, నల్ల సాయి కిరణ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 106 ఉద్యోగుల సస్పెన్షన్‌పై స్టే విధించి.. తిరిగి విధుల్లో తీసుకోవాలని తీర్పునివ్వటం శుభపరిణామం



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఒక పార్టీకి చెందిన ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారని 106 మంది ఉద్యోగుల సస్పెన్షన్‌పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించి. తిరిగివిధుల్లోకి తీసుకోవాలని తీర్పు నివ్వటం శుభపరిణామమని మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లా డుతూ రాజకీయ కుట్రదారులకు హైకోర్టు తీర్పు చెంప పెట్టులాంటిదన్నారు. 106 ఉద్యోగులను సస్పెన్షన్‌పై స్టే విధించి, తిరిగి విధుల్లో తీసు కోవాలని తీర్పునివ్వటం స్వాగతిస్తున్నట్లు తెలి పారు. స్వార్థ బుద్ధితో 106 కుటుంబాల్లో దు:ఖం నింపిన ధర్మమే గెలిచిందన్నారు. వాస్తవాలు ఎప్పటికైన వెలుగు చూస్తాయని, కుట్రలు ఎప్పటికైన బయట పడుతాయన్నారు. బాధిత కుటుంబ సభ్యులు సైతం ఆందోళనపడాల్సిన అవసరం లేదు, తుది తీర్పు అనుకూలంగా వస్తుందన్నారు.

## సికిందర్లాపూర్ ఆలయ హుండీ లెక్కింపు

### రూ. 3 లక్షల 25 వేల 165



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంపరిధిలోని సికింద్లా పూర్ శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి దేవాలయంలో నాలుగు నెలలకు సంబంధించిన ఆలయ హుండీ లెక్కింపును ఆలయ కార్యనిర్వాహణాధికారి శశిధర్ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించడం జరిగినది. దేవాదాయ, ధర్మ దాయ శాఖ జిల్లా అధికారులు, ఆలయ ప్రధాన అర్చ కులు ధనుంజయ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వామివారి భక్తుల సమక్షంలో ఆలయ హుండీ లెక్కిం చగా 3 లక్షల 25 వేల 1 వంద 65 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ శశిధర్ తెలిపారు. హుండీ డబ్బులను దేవాలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో జమచేయనున్నట్లు ఆయన తెలి పారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరిం చాలని ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామారం నర్సిములు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ నర్సింహా రెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి

ప్రజాపక్షం/హన్మకొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడు తాయని వరంగల్ రెండవ అడిషనల్ జడ్జి మనీషా శ్రావణ్ అన్నారు.శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ అడిషనల్ జడ్జి మనీషా శ్రావణ్ ఆటల పోటీలను ప్రారం భించారు, ఈ సందర్భంగా న్యాయవాదులు పోటీలలో పాల్గొని విజయవంతం చేశారు,. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియే షన్ అధ్యక్షులు జీవన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముదస్సిర్ ఖయ్యూమి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ వెంకటరమణ, లేడీ జాయింట్ సెక్రటరీ గోపిక రాణి, కార్యవర్గ సభ్యులు పెండ్యాల అనిల్ కుమార్, ఎ.రాజ్ కుమార్, విక్రమ్, శ్రుతి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి తిరుకళ్యాణోత్సవం..

ప్రజాపక్షం/బెజ్జంకి : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి తిరుకళ్యాణ మహో త్సవాన్ని శుక్రవారం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో అర్చకులు సాంప్రదాయాలతో వేదమంత్రాలతో అంగరంగ వైభవంగ ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఎద్దు మృతి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : పిడుగు పాటుకు గురై ఓ ఎద్దు మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లిలో చోటు చేసుకుంది. శుక్రవారం వడ గాలులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడటంతో గ్రామానికి చెందిన భూమొల్ల కొంద య్యకు చెందిన కాడెద్దు మృతి చెందింది. తన పోలం సమీపంలోని తుమ్మ చెట్టు వద్ద కట్టేసి ఉంచిన ఎద్దుపై పిడుగు పడినట్లు బాధిత రైతు తెలిపారు.ఈ సంఘటనతో రూ. 60 వేల ఆర్థిక నష్టం సంబ వించినట్లు రైతు రోదిస్తూ తెలిపారు, ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి సాగు చేసిన వరి పూర్తిగా ఎండిపోయి ఆవేదనతో ఉన్న రైతుకు పిడుగు రూపంలో కాడెద్దును మృత్యువు కబలించుక పోవ డంతో ఆ రైతు కన్నీరు మున్నీరయ్యారు. తనను ఆర్థికంగా ప్రభుత్వ ఆదుకోవాలని రైతు కోరారు.

## ఎస్ఎస్‌టి శిబిరాన్ని పరిశీలించిన లోకసభ ఎన్నికల వ్యయపరిశీలకులు



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం పొన్నాల శివారులో నాగులబండ వద్ద రాజీ వ్రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ ఎస్టి శిబిరాన్ని మెదక్ పార్ల మెంట్ ఎన్నికల వ్యయ పరిశీల కులు సునిల్ కుమార్ రాజ్వన్షీ, జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరితో కలిసి పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని శిబిర అధికారులను తెలిపారు. రోజు వారి రిపోర్టులను పొందుపర్చి రికార్డులను పరి శీలించారు. శిబిరానికి రాజీవ్ రాహదారిపై ఎల్లప్పుడు నిఘా ఉంచేందుకు సిసి కెమెరా ఫిట్టింగ్ త్వరగా అమర్చాలని సూచిం చారు. ఎక్కడ ఏలాంటి పొరపాట్లు జరుగకుండ పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/కమలాపూర్ : మండలంలో బెల్ట్ షాప్ నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమలా పూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ హెచ్చరించారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన గట్టు అనిల్, ముంజ యుగంధర్, పోరండ్ల కుమార స్వామి, పోరండ్ల రఘుపతి లు వారి ఇండ్లలో అక్రమంగా మద్యాన్ని కలిగి ఉన్నారని సమాచారం మేరకు వారి ఇండ్లను తనిఖీ చేయగా గట్టు అనిల్ వద్ద రూ. 9150 విలువ గల మద్యం, ముంజ యుగంధర్ వద్ద రూ. 8830 రూపాయల విలువ గల మద్యం, పోరండ్ల కుమారస్వామి వద్ద రూ. 5490 విలువ గల మద్యం, పోరండ్ల రఘుపతి వద్ద రూ. 13,990 రూపాయల విలువ గల మద్యం లభించింది. వెంటనే మేము పై నలుగురిని అరెస్టు చేసి పట్టుబడిన మద్యం ను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పె క్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లవకుశ రెడ్డి, కానిస్టేబుల్ పాషా, సురేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.